

# ఆలింగనమా నీకు శుభం!

# వీరభద్రరావ్ పద్మిని

సురేష్‌కి ఎయిర్‌పోర్టులో వీడ్కోలుచెప్పి ఇంటికి వచ్చేసరికి మనసు అదోలా అయిపోయింది. అతను ఆర్నెల్లపాటు నాకు కనపడదనే దిగులుతోపాటు, ఆర్నెల్లపాటు అతని సతాయింపు ఉండదనే రిలీఫ్‌కూడా మనసుకి కలిగింది.

మొదటిది సహజం.

రెండోది చిత్రం - చాలా విచిత్రం.

సంవత్సరం క్రితం పరిచయమై, స్నేహితుడై, మెల్ల మెల్లగా ప్రేమికుడైన వ్యక్తి ఆర్నెల్లపాటు నాకు దూరంగా ఉంటాడని తెలిసి రిలీఫ్ ఫీలవడం ఆశ్చర్యం కదూ!

ఓ స్నేహితురాలి ఇంట్లో పార్టీకవెళితే సురేష్ అక్కడే పరిచయమయ్యేడు. లవ్ ఎట్ ఫస్ట్‌సైట్ కాదుగాని లైకింగ్ ఎట్ ఫస్ట్ సైట్ లాంటిది కలిగింది. అతనో కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నాడు. నీట్‌గా, హుందాగా, ఆకర్షణీయంగా ఉంటాడు.

అతనితో పరిచయాన్ని వృద్ధి చేసుకునేందుకు నేనే ఎక్కువ చొరవ చూపించాను. తర్వాత చాలాసార్లు కల్సుకున్నాం. నాకు అతనిలో ఏం నచ్చింది అంటే, చెప్పడం కష్టం.

తొణుకు, బెణుకులేని అతని హుందాతనమా? ఎప్పుడూ కడిగిన మంచి ముత్యంలా ఉండే అతని శుభ్రతా? ఫేర్‌ఫాక్స్ నుంచి ఫాంటమ్ విమానాలవరకు అతనికి తెల్సిన విజ్ఞానమా?-

అలాగని నేను అతనికి ఏ విషయంలోను తీసిపోను. ఇది అహంకారం కాదుగాని, ఆత్మవిశ్వాసం. నేను అందంగానే ఉంటాను. మంచి పొడవు, పొడవుకితగ్గ ఒళ్ళు, ఆడతనానికి కావల్సిన ఒంపుసొంపులు.... అనుమానం లేకుండా నేను అందగత్తెనే. నేనూ చదువుకున్నాను. బ్యాంక్‌లో ఆఫీసర్‌గా పనిచేస్తున్నాను. నా తలిదండ్రులు బెంగుళూర్‌లో ఉంటున్న కారణంగా ఓ స్నేహితురాలితోకలిసి ఫ్లాట్ అద్దెకు తీసుకుని ఉంటున్నాను.

సురేష్ చాలా రూల్స్ మనిషి. జీవితనానికి కొన్ని రూల్సుపెట్టుకుని తూ.చ. తప్పకుండా వాటిని పాటిస్తాడు. అతని ఫ్లాట్‌కి నేను చాలాసార్లు వెళ్ళాను. అతని ఇల్లంతా శుభ్రంగా, పద్ధతిప్రకారం ఉంటుంది. ఫ్రిజ్‌లోంచి వాటర్ బాటిల్ తీసుకుని గ్లాసులోకి నీళ్ళు వంపుకున్న మరుక్షణం బాటిల్‌కి మూత పెట్టేయ్యాలంటాడు.

ఈదురు గాలికి జుట్టు చెరిగిపోతే అన్‌రూలీగావుండే అతని జుట్టు చూడాలని చాలా ఆశపడేదాన్ని- కాని వెంటనే జేబులోంచిదువ్వెన తీసి తల దువ్వుకునేవాడు.

ఇదీ అదీ అనికాదు- ప్రతీ విషయంలోనూ రూలు రూలే!

అతను నా కోసం పదినిముషాలు వెయిట్ చేసి "నీ కోసం క్షణమోయుగంలా గడిపాను" అంటాడని ఎన్నోసార్లు ఆశపడ్డాను. అదీ ఎప్పుడూ తీరలేదు.

ఆఫీసులో తన స్టెనో ఓ లెటర్ పోస్టుచెయ్యడం ఒకరోజు ఆలస్యంచేసిందని 'మెమో' ఇచ్చానని అతను చెప్పినప్పుడు నాకు చాలా కోపం వచ్చింది.

ఓ ఆదివారం నేనతని ఫ్లాట్‌కి వెళ్ళాను. కాసేపు ఇద్దరం కబుర్లు చెప్పుకున్నాం. సడెన్‌గా నాకో ఆలోచన వచ్చింది.

"సంగీతలో నుంచి పిక్చరుంది- వెడదాం" అన్నాను.

"ఇలా హఠాత్తుగా వెడితే టిక్కెట్లు దొరకవ్ అందులో ఈ వేళ ఆదివారం" అన్నాడు.

"ప్రయత్నిద్దాం. దొరక్కపోతే అలానడుచుకుంటూ రైల్వేస్టేషన్‌కి వెళ్ళి ఫ్లాట్‌ఫాం మీద అటు ఇటు తిరుగుదాం" అన్నాను.

"అయాం సారీ- ముందుగా ప్రోగ్రామ్ లేకుండా హఠాత్తుగా అలా వెళ్ళిపోడం నాకిష్టం లేదు. జీవితానికి ఓ పద్ధతి ఉండాలి" అన్నాడు.

ఒకోసారి భలే కోపం వస్తుంది.

కాని- అతనిమీద ఏదో ఇష్టం.... అదేమిటని స్పష్టంగా చెప్పలేను.

సురేష్ మా రూంకి చాలాసార్లు వచ్చాడు. ప్రతిసారి పుస్తకాలు చిందరవందరగా ఉన్నాయనో, బట్టలు సర్దుకోలేదనో, చదువుకుని మంచి ఉద్యోగాల్లో ఉన్నవాళ్ళ పద్ధతి ప్రకారం ఉండాలని ఉపన్యాసాలు ఇచ్చాడు.

ఎయిర్‌పోర్టులో "రెండు రోజులకో ఉత్తరం పెద్దది రాయాలి" అన్నాను.

"నేను వెడుతున్నది ట్రైనింగ్‌కి, తీరికగా కూర్చుని ప్రేమలేఖలు రాయడానిక్కాదు. ట్రైంని బట్టి వేస్తాను" అన్నాడు.

అతను ఢిల్లీ వెళ్ళిపోయి రెండు నెలలు కావస్తోంది. మూడు ఉత్తరాలు మాత్రం రాశాడు. మూడూ కార్డులే. నేను ఆరు పెద్ద పెద్ద ఉత్తరాలు రాశాను. అతను రోజూ తొమ్మిదిన్నరకల్లా నిద్రపోతాడు. మరో అరగంట మెలకువగా ఉంటే నాకో పెద్ద ఉత్తరం రాయొచ్చు....

నాకు కోపం వచ్చింది.

నాతో కలిసి ఉంటున్న ఉషారాణి టెలిఫోన్స్‌లో పనిచేస్తున్న మూలంగా మా ఫ్లాట్‌లో ఫోనుంది. సురేష్ ఫోన్‌చేస్తాడని చాలా ఆశించాను. కాని.... నిరాశే మిగిలింది.

ఓరోజు సడెన్‌గా ఫ్లయిట్లో వచ్చేసి "నిన్ను చూసి వెడదామని వచ్చాను" అంటాడని...

అన్నీ నిరాశలే....

నేను అతనికి ఉత్తరాలు రాయటం మానేశాను.

విజయ్ నాకు చిత్రంగా పరిచయమయ్యాడు ఆ రోజు సాయంత్రం బ్యాంక్‌నుంచి నడుచుకుంటూ బైల్దేరాను. మధ్యలో టూత్‌పేస్టు, సబ్బులు, పౌడర్.... ఏవేవో కొన్నాను. షాపువాడు అన్నీ కలిపి ఓ కాగితం సంచిలో వేసి ఇచ్చాడు. ఓ చేతిలో బ్యాగ్, మరో చేతిలో కాగితం సంచి పట్టుకుని నడుస్తున్నాను. హఠాత్తుగా ఈదురు గాలి మొదలైంది. ఆటో ఎక్కుదామంటే ఖాళీ ఆటో దొరకలేదు. గాలి బాగా స్పీడుగా వీస్తోంది. వేనిటీ బ్యాగ్ చంకకి తగిలించుకుని, ఓ చేత్తో సరుకుల సంచి పట్టుకుని, మరో చేత్తో కిందకి జారిపోతున్న పైట నొక్కి పట్టి వడివడిగా నడుస్తున్నాను. స్పీడుగా వెడుతున్న ఆటోల్ని, స్కూటర్లని తప్పించుకుంటూ నడవడం కష్టంగానే ఉంది. గాలికి చీరకూడా లేచిపోతోంది

ఇంతలో జడివాన ప్రారంభమైంది. జల్లెళ్ళతో కాకుండా పెద్దపెద్ద పీపాలతో ఆకాశం మీంచి నీళ్ళు కుంపుతున్నట్టు వాన....

ఇంక చేసేదిలేక దగ్గర్లో ఉన్న బస్ షెల్టర్ దగ్గిరే నిలబడ్డాను. అక్కడికి చేరుకున్నానోలేదో తడిసిన కాగితం సంచి విడిపోయి అందులో వస్తువులన్నీ చిందరవందరగా కింద పడిపోయాయి. షెల్టర్‌దగ్గర నిలబడిన వాళ్ళందరూ వింతగా చూస్తున్నారు. కింద పడిపోయిన వస్తువులన్నీ ఏరుకుంటున్నాను. అవన్నీ రెండో చేతిలో ఇమడటం లేదు. మళ్ళీ కింద పడిపోతున్నాయి. నా పరిస్థితి అయోమయంగా ఉంది. నాకు ఉడుకుమోత్తనం వచ్చింది.

"అరె, అన్నీ కింద పడిపోతున్నాయే!"

షెల్టర్ దగ్గరున్న జనంలోంచి ఒకతను ముందుకి వచ్చి కిందపడిన వస్తువులు ఏరడం ప్రారంభించాడు. కొన్ని నా చేతులకి అందించి మిగిలినవి తన చేతిలో పట్టుకున్నాడు.

వర్షం ఎంత హడావుడిగా ప్రారంభమయిందో అంత త్వరగాను తగ్గిపోయింది. సబ్బులాంటి చిన్న చిన్న వస్తువులు వ్యానిటీ బేగ్‌లో వేసాను కాని ఇంకా చాలా వున్నాయి.

"మీరుండేది ఎక్కడ?" అడిగాడతను.

చెప్పాను.

"పదండి. ఈ సరుకులన్నీ నేను పట్టుకుంటాను. మెల్లగా నడుచుకుంటూ వెడదాం. మ ఇంటి దగ్గిరే మీకివి ఇచ్చేసి నేను వెళ్ళిపోతాను" అన్నాడు.

"చాలా థాంక్స్."

వర్షానికి ఇద్దరం తడిసి ముద్దయిపోయాం. నాకైతే మరీ ఇబ్బందిగా వుంది. తడిసిపోయిన చీర ఒంటికి అతుక్కుపోయింది. పల్చటి జాకెట్టులోంచి శరీరం కనిపిస్తోంది. కొంగు పూర్తిగా కప్పుకుంటే చలి పుట్టించేస్తోంది.

కొంత దూరం నడిచాక తనని తాను పరిచ

# సినిమా పేజి





## డబ్బింగ్ చెప్పేందుకు పోటీపడుతున్న తారలు





మనకున్న హీరోయిన్స్‌లో ఎక్కువ మంది పరభాషలోవారే. కనుముక్కుతీరుఅందం ఆకర్షణ వుంటేచాలు మనవాళ్ళు హీరోయిన్‌గా బుక్ చేసేస్తారు వారిలో ఎందరో తెలుగు చిత్ర రంగానికి ప్రాధాన్యత ఇచ్చాయి. కారణం వారి మాటల్లోనే చెప్పాలంటే 'ఇక్కడ రెమ్యునరేషన్ ఎక్కువ, ట్రీట్‌మెంట్ బావుంటుందని, వారికి మన డబ్బింగ్ ఆర్టిస్టులు గొంతు అరువు ఇచ్చేవారు. ఇప్పుడు వారిలో పట్టుదల పెరిగింది. మా డైలాగులు మేమే చెప్పుకోమంటామనే స్థితికి వచ్చేసారు. కష్టపడి నేర్చుకుని ఇప్పుడు తమ గొంతుతోనే తెలుగు డైలాగులు పలుకుతున్నారు. హీరోలుగా వచ్చినవారుకూడా అవస్థపడే మరీ నేర్చుకుని చెపుతున్నాడు. దానికి వారు చెప్పే కారణం వుంది. మేము ఎంత కష్టపడినా నటించినా దానికి సరైనరీతిలో డైలాగ్ చెప్పక పోతే మాకు రావాల్సిన పేరు రాదని భయం.

ఇప్పటివరకు కొందరైనా వారిపేరుమీద బ్రతుకుతున్నారు ఈ దెబ్బతో వాళ్ళు మరోటి ఎదుక్కోవాల్సిందే....

---

యం చేసుకున్నాడు. పేరు విజయ్ .... ఏదో ఇన్సూరెన్సు కంపెనీలో పని చేస్తాడు. నన్ను నేను పరిచయం చేసుకున్నాను.

మనిషి జీవితాన్ని ఖుషీగా తీసుకునేవాడిలా వున్నాడు. అతని చొక్కాకి రెండో బొత్తాం లేదు. అది చూడగానే నాకు సురేష్ జ్ఞాపకం వచ్చాడు.

ఓసారి ఇద్దరం సినిమా వెళ్ళాం. తీరా హాల్ దగ్గరికెళ్ళాక తన చొక్కా బొత్తాం ఊడిపోయినట్టు చూసుకున్నాడు సురేష్.... "వెంటనే వెళ్ళిపోదాం పద" అని వెనక్కి తీసుకొచ్చేసాడు. నాకు భలే కోపం వచ్చింది.

ఈ రోజు సంచిలేకుండా సరుకులు కొనడం, వర్షానికి అవన్నీ రోడ్ మీద పడిపోవడం..... ఇవన్నీ చూస్తే సురేష్ తెగ సతాయించేవాడు. ఓ పద్ధతిలేకుండా బతుకుతావ్. అని విమర్శించేవాడు.

మా ఫ్లాట్ దగ్గరకి చేరుకున్నాక విజయ్‌ని లోపలి కొచ్చి టీ తాగివెళ్ళమని ఆహ్వానించాను. ముందు 'వద్దులెండి' అన్నాడు మళ్ళీ పిలిచేసరికి లోపలికి వచ్చాడు.

తాళం తీసి లోపలికి తీసికెళ్ళాను. సోఫాలో నా బ్రా, నా స్నేహితురాలి పాంటీస్ పడున్నాయి. వాటినితీసి వేరే బట్టల కిందకి తోసేసి అతన్ని కూర్చోమన్నాను. తన చేతిలో సరుకులన్నీ సోఫాలో పెట్టి కూర్చున్నాడు. తువ్వాలిస్తే తల తుడుచుకున్నాడు. తల దువ్వుకోమంటే "ఎందుకు పది నిమిషాల్లో ఆరి పోతుంది కదా!" అన్నాడు.

టీ తాగి, అరగంట సేపు కబుర్లు చెప్పి అతను వెళ్ళి పోయాడు....

మర్నాడే ఫోన్ చేసాడు. మరో రెండు రోజులు పోయాక మళ్ళీ కలిశాం. అలా కలుస్తూనే ఉన్నాం. కలిసి తిరుగుతూనే ఉన్నాం. సినిమాలకి....పార్కులకి....

ఓ రోజు మా బ్యాంక్‌లో క్యాషియర్‌కి క్యాష్ పదివేలు తక్కువ వచ్చింది. అతను హడలిపోయి బెంబేలెత్తి పోతుంటే నేను, మరో ఆఫీసర్ కలిసి ఎకౌంట్స్ సరిచేసి పెట్టాం. దాంతో విజయ్‌ని పార్కులో కలవడం గంట ఆలస్యమైంది. అతనికి క్షమాపణలు చెప్పుకున్నాను.

"అరె. భలేవారే.... నిరీక్షించడంలో గొప్ప ఆనందం ఉంది" అన్నాడు.

ఆ రాత్రి అతను కలలోకొచ్చాడు. ఇద్దరం బిగికౌగిలిలో ఉండగా సురేష్ హఠాత్తుగా ఇంట్లోకొచ్చాడు. ఇద్దరం కౌగిలి విడివడ్డాము. నాకెందుకో భయం వేసింది. సురేష్ కోపంగా వెళ్ళిపోయాడు. ఆ మర్నాడు ఆఫీస్‌కెళ్ళబుద్ధికాలేదు నాకు.

ఇంట్లోనే ఉన్నాను. హఠాత్తుగా చెప్పా పెట్టకుండా విజయ్ వచ్చాడు.

"ఇదేమిటి? ఆఫీసుకి వెళ్ళలేదా?" అనడిగాను

"వెళ్ళాను. సడెన్‌గా మీరు గుర్తుకొచ్చారు. సరదాగా సినిమాకి వెళదాం అనిపించింది. మధ్యాహ్నం శెలవుపెట్టి వచ్చేసాను' అన్నాడు.

ఇలాంటివి ఎన్నో సంఘటనలు జరిగాయి.

మెల్లగా నా మనసులో సురేష్ స్థానం విజయ్ ఆక్రమించుకుంటున్నాడు. ఆ మార్పు నాకు తెలుస్తోంది. అయినా నేను బాధపడటంలేదు.... సురేష్‌కి ఉత్తరాలు రాయడం మానేశాను.

ఓ రోజు విజయ్ మా ఫ్లాట్‌లో ఉండగా ఫోన్ రింగయ్యింది. తనే ఫోనెత్తాడు. "ఎవరో సురేష్."

నేను ఫోను తీసుకున్నాను.

"హలో సురేష్ ఎలా వున్నావ్?"

"ఫోనెత్తిన ఆ మగాడెవరు?"

"విజయ్ అని...." నేను చెప్పడం పూర్తికాలేదు.

"నేను లేకపోయినా నువ్వు సుఖంగానే వున్నట్టున్నావ్.... గుడ్ లక్" ఫోను పెట్టేసాడు

"ఎవరతను?" విజయ్ అడిగాడు.

ఇన్నాళ్ళు సురేష్ గురించి అతనికి చెప్పలేదు. ఇప్పుడు చెప్పేయడమే మంచిదనిపించింది.

మొత్తం కథంతా చెప్పేసాను.

అంతా విన్నాడు.

"ఓ మనిషికోసం మరో మనిషి మారితే మంచిదే.... కాని అవతల మనిషిని మార్చి తీరాలనుకోవడంతోనే సమస్య మొదలౌతుంది. ఓ మనిషిని మరో మనిషి డామినేట్ చెయ్యాలనుకోడంతోనే ప్రపంచంలో సుఖం లేకుండా పోతోంది....

జీవితానికి కావల్సినవి ప్రిన్సిపుల్.... రూల్స్ కాదు. రూల్స్ పెట్టుకొని మనని మనం బంధించుకోవడంలోనే శాంతి, సౌఖ్యం పోతాయి."

నేను విజయ్‌కేసి చూస్తూండిపోయాను.

అతను మొదటిరోజున తొడుక్కున్న చొక్కా తొడుక్కున్నాడు. ఆ చొక్కాకి రెండో బొత్తాం లేదు.

"ఆ చొక్కా విప్పెయ్యి- పై బటన్ తీసి కుడతాను' అన్నాను.

"నువ్వు ఊ అంటే" ముహూర్తాలు పెట్టించి కొత్త షర్టులు కుట్టించుకుంటాను" అన్నాడు.

సోఫాలో అతనికి దగ్గరగా జరిగాను.

ఇదంతా కలలో ఆలింగనం చేసిన ఫలం.